సమావేశంలో మాట్లాడుతున్న నయీముద్దీన్

మైనార్టీల రుణాలను మాయం చేసిన కాంగ్రెస్

- తీరని అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- వివక్ష చూపిస్తే పోరాటం తప్పదు
- బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు నయీమొద్దీన్

గిర్మాజీపేట, డిసెంబర్ 28: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మైనార్టీల రుణాలు మాయం అయ్యాయని బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు నయీమొద్దీన్ అన్నారు. మైనార్టీ నాయకులతో కలిసి వరంగల్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి మంజూరు చేసిన రుణాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలపై అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టారు. కేసీఆర్ సర్కార్ మంజూరు చేసిన 20 వేల కుట్టుమిషన్లను కాంగ్రెస్ పంపిణీ చేయకుండా ఎగవేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో ఎంపికైన లబ్ధిదారులు కాకుండా మళ్లీ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని మైనార్టీ మహిళలను మోసం చేస్తున్నదని ధ్వజమెత్తారు. మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, వారి హక్కులను కాపాడడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని దుయ్యబట్టారు. మైనార్టీలు సాధించుకున్న షాదీఖాన నిర్మాణాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. మైనార్టీలపై చిన్నచూపును ప్రదర్శిస్తే రానున్న రోజుల్లో సర్కార్‌పై పోరాటం చేస్తామని హెచ్చరించారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. వివక్ష చూపిస్తే తిరుగుబాటు తప్పదని ఆయన కాంగ్రెస్‌ను హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం 20వ డివిజన్ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్, దస్తగిర్, యాసిన్, అజార్, ఎండీ ఫకీర్, ఖయ్యూం, సంధాని, రెహానా, అఫ్రిన్ పాల్గొన్నారు.

పైడిపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన

దివ్యాంగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కాశీబుగ్గ, డిసెంబర్ 28: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో నిర్మించిన 70 డబుల్ బెడ్‌రూం ఇండ్లను శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరమ్మతులు చేసి దివ్యాంగులకు కేటాయించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. భవనం మూడు అంతస్తులు ఉన్నందున దివ్యాంగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, గృహ నిర్మాణ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఐఆర్ఆర్ బాధితులకు న్యాయం చేస్తా

కుడా-2041 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్డు బైపాస్ రోడ్డుతో నష్టం జరగకుండా రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట ప్రాంతాలకు చెందిన రైతులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. కొందరికి మేలు చేసేలా ఉందని, ఆర్డీవో, తహసీల్దార్ భూసేకరణ జాబితా ప్రకారం కాకుండా రెండుసార్లు బైపాస్ రోడ్డు ప్రతిపాదనలు మార్చడం వెనక పెద్దల హస్తం ఉందని వారు ఆరోపించారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సుంకరి ప్రశాంత్, అచ్చ అమర్‌నాథ్, అనిగె రవి, కమలాపురం రాజేశ్వర్‌రావు, సుధాకర్, జితేందర్, మోర్తాల రమేశ్, బుద్ద గణేశ్, రామేందర్‌రెడ్డి, బుద్ధె కృష్ణ మూర్తి, అల్లాడి శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలు

నర్సంపేట, డిసెంబర్ 28: రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన గన్నారపు ఐలయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం విధులకు హాజరయ్యేందుకు ఇంటి నుంచి బైక్ బయల్దేరాడు. అంబేద్కర్ సెంటర్‌లో బైక్ అదుపు తప్పి ఓ కారు సైడ్ మిర్రర్‌కు తాకగడంతో ఐలయ్య కిందపడ్డాడు. కుడి కాలు పాదంలో ఎముకలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయమైంది. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలోని మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. రూము, భోజనం ఫ్రీ. Q: 7-డిగ్రీ, జీ॥ 16 వేల నుంచి 18 వేలు. యూనిఫామ్/డ్రెస్‌కోడ్/ఐడి కార్డు కోసం 3600/- చెల్లించాలి. వెంటనే సంప్రదించండి. సెల్ : 9701768362.
NT-326630

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలి

- విదేశాలకు ఎగుమతి చేసుకునేలా మిరప పంట పండించాలి
- నాణ్యమైన మిర్చికి అధిక ధర పొందొచ్చు
- అధికారులు అందుబాటులో ఉండాలి
- కలెక్టర్ సత్యశారద

నర్సంపేట: అధికారులతో కలిసి మిర్చి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, డిసెంబర్ 28: రైతులు ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారుల సలహాలు, సూచనలు విధిగా పాటించాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని మాదన్నపేట రైతు వేదికలో శనివారం ఆమె ఉద్యాన, వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు సంయుక్తంగా మిర్చి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించాయి. ముందుగా కలెక్టర్ మాదన్నపేట, నాగుర్లపల్లిలో క్యాలీఫ్లవర్, మిరప తోటలను స్వయంగా పరిశీలించారు. సాగు విధానం, రైతు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిరప కోత అనంతరం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతు వేదికలో కలెక్టర్ వివరించారు. మిరప పంట కోత తర్వాత ఎండలో ఆరబెట్టుకొని కాయ పరిమాణం, రంగు అదనంగా గ్రేడింగ్ చేసుకొని వేర్వేరుగా మార్కెట్‌కు తరలిస్తే అధిక ధర పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రిమి సంహారక మందుల వాడకం విషయంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించడం వల్ల ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునేలా మిరప పంటను పండించొచ్చన్నారు. అధికారులు కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నాగరాజు, వీరన్న, డీఏవో అనురాధ, జడ్పీ సీఈవో రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏడీఏ దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ అధికారి సురేఖ, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఏవో కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదన్నపేటను విలీనం చేయొద్దు

నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయొద్దని గ్రామస్తులు కోరారు. మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు కలెక్టర్ సత్య శారదకు శనివారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, దండు రవి, పోలబోయిన నూతన్ కుమార్, దేశిని సుదర్శన్, గంధం రాజు, పెసరు శ్యామ్, కర్నె సాంబయ్య, మొలుగూరి చంద్రమౌళి, కేశెట్టి శ్రీనివాస్, దండు రమేశ్, అజీం పాషా, ఆకుల ప్రశాంత్, మొలుగూరి సురేందర్, కొత్త కొండ శ్రీకాంత్, అనుమాల రాజేశ్, కొర్ర గవార్‌సింగ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

ఖిలావరంగల్: గురుకుల పాఠశాలల్లో పౌష్టికాహారం, నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం పెంచిన మెస్‌చార్జీలను విధిగా అమలు చేయాలన్నారు. చలికాలంలో విద్యార్థుల స్నానాలకు వేడి నీళ్లు అందించాలని, వచ్చే విద్యా సంవత్సరానికి హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి, మైనార్టీ శాఖ అధికారి రమేశ్, డీఈవో జ్ఞానేశ్వర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'విద్యార్థుల జీవితాలను బుగ్గిపాలు చేయొద్దు'

నల్లబెల్లి, డిసెంబర్ 28: విద్యార్థుల జీవితాలను బుగ్గిపాలు చేయొద్దని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ కోరారు. సర్వశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందడుగు వేసి విద్యార్థుల భవితకు కృషి చేయాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్‌ఖన్నాకు శనివారం ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. సర్వశిక్ష ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే మార్చిలో పరీక్షలు రాయనున్న పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, చిరంజీవి, సురేశ్, రామానాయుడు, కనకరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

'అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి'

ఖిలావరంగల్, డిసెంబర్ 28: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని కేయూ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం కృష్ణ అన్నారు. శివనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో శనివారం 'మనుస్మృతి, భారత రాజ్యాంగం' అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్‌షా తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ సాంబమూర్తి, ఎన్.రత్నమాల, ఏ కుమార్, దుర్గయ్య, ఆవుల ఉదయ్, చుక్క ప్రశాంత్, భవాణి, అనిత, మంజుల, స్వాతి, షమీనా, రజియా, రాజు, మానస, జరీనా, భాగ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యం

చెన్నారావుపేట, డిసెంబర్ 28: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వంగపండ్ల చిన్న రాజు ఆరోపించారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు కేటాయించిందని తెలిపారు. 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను ఏర్పాటు చేశారని, సర్వేయర్ రోజుకు కనీసం 20 ఇండ్లను సర్వే చేయాల్సి ఉన్నా, అధికారులు మాత్రం చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని వాపోయారు. సకాలంలో సర్వే పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

వర్ధన్నపేట, డిసెంబర్ 28: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన ఘటన ఇల్లంద శివారులో జరిగింది. బైక్‌పై వేగంగా వచ్చి అదుపు తప్పి పడిపోవడంతో నల్లబెల్లి గ్రామానికి చెందిన ముత్యం అనిల్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అంబులెన్స్‌లో దవాఖానకు తరలించినట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నితీశ్(ఫైల్)

చెన్నారావుపేట, డిసెంబర్ 28: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కోనాపురంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఈదుల సతీశ్(19) కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 22న నొప్పి ఎక్కువ కావడంతో భరించలేక ఎలుకల మందు తాగాడు. గమనించిన తల్లిదండ్రులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. సతీశ్ తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై లక్ష్మణమూర్తి తెలిపారు.

'సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి'

ఖిలావరంగల్, డిసెంబర్ 28: అజంజాహి మిల్లు కార్మిక భవనం సర్వేను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మార్టిన్ లూథర్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం నాయకులు వరంగల్ ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. కాసం షాపింగ్ మాల్ భవన శంకుస్థాపనలో మాజీ ఎమ్మెల్సీ పాల్గొనడంతో ఆ స్థలం వివాదాస్పదంగా మారిందన్నారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసేలా సర్వే ఉండాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాదాసు రాజు, పీ జనార్ధన్, శివరాత్రి నాగరాజు, పులి రాజు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యువరాజ్

మాట్లాడుతున్న గోనె యువరాజ్

నర్సంపేట, డిసెంబర్ 28: సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్ డిమాండ్ చేశారు. సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి, బీఆర్టీయూ తరపున సంఘీభావం ప్రకటించారు. అనంతరం యువరాజ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ ఉద్యోగులు 23 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరసన కార్యక్రమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. గత ఆగస్టులో టీపీసీసీ అధ్యక్ష హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఏడాది గడిచినా ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ప్రతి ఉద్యోగికి రూ. 10 లక్షల జీవిత బీమా, రూ. 10 లక్షల హెల్త్ ఇన్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

వారితో ప్రభుత్వం చర్చలు జరపాలి

చెన్నారావుపేట: సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు భద్రయ్య అన్నారు. ఉద్యోగుల సమ్మెతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 22 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసనతో విద్యా శాఖలో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. డీఈవో, ఎమ్మార్సీ కార్యాలయాలు బోసిపోతున్నాయని, కేజీబీవీల్లో బోధన కుంటుపడిందన్నారు. ఆయన వెంట యాకయ్య, ఉమాశంకర్, కొమురయ్య ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటయ్య

ఖిలావరంగల్, డిసెంబర్ 28: గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ కో కన్వీనర్ చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికులు ధర్నా నిర్వహించారు. జీపీ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్కకు పలుమార్లు విన్నవించినా పెడచెవిన పెట్టారని విమర్శించారు. జీవో 60 ప్రకారం జీపీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెకటర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపాక రాజేందర్, కే రాజు, ఉగ్గుమల్ల రాజశేఖర్, మౌనిక పాల్గొన్నారు.

దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, డిసెంబర్ 28: దైవ సన్నిధానంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా మైలారంలో పెద్దమ్మతల్లి ఆలయ సమగ్రాభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునాపత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, పూస మధు, లేతాకుల రంగారెడ్డి, భూక్యా సురేందర్‌రాథోడ్, మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలకేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల సమీపంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి సహకారంతో యువజన సంఘాలు నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

సమస్యలు తెలుసుకుంటున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్

పోచమ్మమైదాన్, డిసెంబర్ 28: మార్చి 5 నుంచి నిర్వహించనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ దిశానిర్దేశం చేశారు. ఇంటర్‌బోర్డు ఆదేశాల మేరకు వరంగల్ పోచమ్మమైదాన్‌లోని బాలికల ఎస్ఆర్ జూనియర్ కళాశాల, కొత్తవాడలోని ఏకశిల జూనియర్ కళాశాలలోని థియరీ వార్షిక పరీక్షాల్లోని వసతులను శనివారం ఆయన పరిశీలించారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో అన్ని తరగతి గదుల్లో డ్యుయల్ డెస్క్‌లు, గాలి వచ్చేలా వెంటిలేషన్, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, సీసీ కెమెరాల సౌకర్యం ఉండాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరీక్షా కేంద్రాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలు, ప్రశ్నాపత్రాలు, సమాధాన స్టోరేజ్, కార్యాలయ విధుల అంశాలపై చర్చించారు. కళాశాలల్లో ఎన్ఆర్‌లో పొరపాట్లు ఉంటే ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, ఇంగ్లిషు ప్రాక్టికల్స్, అంతర్గత పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు

గిర్మాజీపేట, డిసెంబర్ 28: గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ శనివారం తెలిపారు. వరంగల్ శాంతినగర్ నివాసి తోట శివనాగ(21) అతని స్నేహితుడు సూర్జిద్‌నగర్‌కు చెందిన వంగ భరత్‌సాయి(22) శాంతినగర్‌లోని చెరువుకట్ట వద్ద గంజాయి తాగుతున్నారు. పెట్రోలింగ్‌లో ఉన్న సిబ్బంది గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరి నుంచి 120 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

జయలక్ష్మి సెంటర్‌లో బురదమయంగా మారిన రోడ్డు

రహదారులు బురదమయం

నర్సంపేట, డిసెంబర్ 28: పట్టణంలోని పలు ప్రధాన రహదారులు బురదమయంగా మారాయి. మున్సిపల్ అధికారుల పట్టింపు లేమితో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జయలక్ష్మి సెంటర్, నర్సంపేట-మల్లంపల్లి 365 జాతీయ ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లోని సమీప నల్లాల పైపులు పగిలిపోవడంతో నీరంతా రోడ్లపై నిలుస్తోంది. జయలక్ష్మి సెంటర్ లీలా ఆస్పత్రి పక్కన మెయిన్ రోడ్డుపైకి పైపులైన్ పగిలి నీళ్లు వస్తున్నా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ప్రత్యేక గ్రీవెన్స్‌కు 30 దరఖాస్తులు

ఖిలావరంగల్, డిసెంబర్ 28: కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణికి 30 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి తెలిపారు. డీఆర్డీఏకు 9, డీడబ్ల్యూవోకు 6, జడ్పీ సీఈవోకు 8, సివిల్ సప్లయ్‌కి 4, ఉపాధి కల్పనా శాఖకు ఒక దరఖాస్తు రాగా, అదనపు కలెక్టర్ ఎండార్స్ చేసి సంబంధిత శాఖలకు పంపించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ కౌసల్యాదేవి పాల్గొన్నారు. కాగా, దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎంజీఎంహెచ్‌లో రూ. 200 తీసుకొని ట్రైన్ రాయితీ సర్టిఫికెట్లు ఇస్తున్నారని, కొన్ని నెలలుగా రైల్వేస్టేషన్ కౌంటర్‌లో మాత్రం తిరస్కరిస్తున్నారని వాపోయారు. డాక్టర్ జయప్రకాశ్ ఇచ్చిన సర్టిఫికెట్లు చెల్లవని రైల్వే అధికారులు చెబుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో బాబు

ఇంటర్ జోనల్ కబడ్డీ ఎంపిక పోటీలు

నర్సంపేట, డిసెంబర్ 28: పట్టణంలోని వ